తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
5 సెప్టెంబర్ 2025
Follow :



# బాబోయ్.. బయో వ్యర్థాలు

## గ్రేటర్‌లో బయో వ్యర్థాల విచ్చలవిడి విస్మరణ
## కాలుష్య నియంత్రణ మండలి నిర్లక్ష్యం

**హైదరాబాద్, సెప్టెంబర్ 05 (జనం సాక్షి):**
గ్రేటర్ హైదరాబాద్‌లోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, చిన్న క్లినిక్‌ల నిర్వాహకులు జీవ వైద్య వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలు, చెత్త కుప్పలు, డంపింగ్ యార్డుల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఇటీవలి భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు పెరగడంతో క్లినిక్‌లలో రోగుల తాకిడి గణనీయంగా పెరిగింది. దీంతో సిరింజీలు, సైలైన్ బాటిళ్లు, సూదులు, డ్రెస్సింగ్ దూది, మూత్ర పైపులు, మాస్కులు, గ్లౌజులు వంటి బయో వ్యర్థాలు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యర్థాలను రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా మున్సిపల్ చెత్త కుప్పల్లో లేదా నిర్మానుష్య ప్రదేశాల్లో విసిరేస్తున్నారు.

### నిర్లక్ష్యంగా వ్యర్థాల పారవేత

ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, గల్లీల్లోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల నుంచి వచ్చే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో లేదా మున్సిపల్ చెత్త వ్యాన్లలో పడేస్తున్నారు. కొన్ని క్లినిక్‌లు గృహ వ్యర్థాలతో కలిపి డస్ట్‌బిన్ కవర్లలో బయో వ్యర్థాలను దాచి చెత్త బండ్లలో వేస్తున్నాయి. దీంతో చెత్త సేకరించే సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు సూదులు, ఫోర్‌సెప్స్ గుచ్చుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లు, హెపటైటిస్, హెచ్‌ఐవీ, టీబీ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ వ్యర్థాలు గాలి, నీటిలో కలవడం వల్ల కాలుష్యం పెరిగి, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది.

### నిబంధనలకు తూట్లు

జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ నిబంధనలు–2016 ప్రకారం, క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల నుంచి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల వరకు బయో మెడికల్ వ్యర్థాలను శాస్త్రీయంగా, సురక్షితంగా నిర్వహించాలి. అయితే, చాలా సెంటర్లు ఈ నిబంధనలను పాటించకుండా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను విసిరేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మున్సిపల్ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### కాలుష్య నియంత్రణ మండలి నిద్రావస్థ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలుష్య నియంత్రణ మండలి సుప్తావస్థలో ఉందని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లలో గ్రేటర్ హైదరాబాద్‌లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, డంపింగ్ యార్డులపై తనిఖీలు లేదా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. బయో వ్యర్థాల సేకరణకు లైసెన్స్ ఇచ్చిన వాహనాలను అన్ని ఆస్పత్రులు, క్లినిక్‌లు వినియోగిస్తున్నాయా అనే విషయంపై పీసీబీ పర్యవేక్షణ లోపించింది.

గ్రేటర్ హైదరాబాద్‌లో పుట్టగొడుగుల్లా పెరిగిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్లపై ర్యాండమ్ తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. బయో వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యం, ప్రజల ఆరోగ్య ప్రమాదాలను నివారించేందుకు కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# మాదారం దగ్గర యూరియా లారీ పట్టివేత

- ముంబాయి నుండి పరిగికి యూరియా తరలింపు
- యూరియా నమూనాల సేకరించిన వ్యవసాయ అధికారులు
- పరీక్ష కోసం ల్యాబ్‌కు తరలింపు
- రిపోర్టు వచ్చేవరకు పోలీస్ అదుపులో యూరియా లారీ



ముంబాయి నుండి పరిగికి యూరియా లోడుతో పరిగి కి వెళుతున్న లారీని పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. పరిగి మండలం మాదారం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ లారీ పట్టుబడింది. యూరియా బస్తాలతో నిండిన లారీని పూడూరు మండలం చనుగోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు..
- జిల్లా 3వ మహాసభలు విజయవంతం చేయాలి..
- జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్..

# టీఎల్ఎం మేళతో బోధన సులభతరం

## అబ్బురపరిచిన మండల స్థాయి టీఎల్ఎం మేలా
## జిల్లా స్థాయికి ఎంపికైన 10 పాఠశాలలు

➤ 3లో..



# చాంపియన్స్‌గా జడ్పిహెచ్ఎస్ తూంకుంట

- ముగిసిన ఎస్ జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు
- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్

➤ 2లో..

# రిటైర్డు ఉద్యోగికి రూ.73 లక్షలు టోకరా

**హైదరాబాద్, సెప్టెంబర్ 05 (జనం సాక్షి):**
వనస్థలిపురంలో నివసించే ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో చిక్కి రూ.73.61 లక్షలు కోల్పోయారు. రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ పీఎంఏ పేరుతో అధిక లాభాలు ఆకర్షిస్తామంటూ మోసగాళ్లు బాధితుడిని నమ్మించి ఈ మోసాన్ని చేశారు.



ఫేస్‌బుక్‌లో ట్రేడింగ్‌కు సంబంధించిన ఓ లింక్‌ను క్లిక్ చేయడంతో బాధితుడి నంబర్ వాట్సాప్ గ్రూప్‌లో చేరింది. ఈ గ్రూప్‌లో స్టాక్స్, పెట్టుబడులపై లాభాలకు సంబంధించిన సమాచారం అందించి నమ్మకం కల్పించారు. రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ పీఎంఏ అనే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయించి, ట్రేడింగ్ ఖాతా తెరిపించారు. ఆ తర్వాత ఆర్‌సీఎల్ స్టాక్ విజన్ పేరుతో మరో వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి, అడ్వైజర్లు స్టాక్స్‌లో పెట్టుబడులకు సూచనలు చేశారు.

మొదట రూ.2 లక్షలతో పెట్టుబడి ప్రారంభించిన బాధితుడికి కొంత లాభం చూపించారు. దీంతో నమ్మకం కలిగిన బాధితుడు దఫాలుగా మరింత పెట్టుబడి పెట్టాడు. ఐపీఓల కోసం లోన్ తీసుకుంటే ఎక్కువ స్టాక్స్ కేటాయిస్తామని నమ్మించారు. ఇలా పెట్టుబడులు పెడుతూ వెళ్లగా, స్క్రీన్‌పై రూ.2.17 కోట్ల లాభం కనిపించింది. అయితే, ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవాలంటే 15 శాతం బ్రోకరేజ్ ఫీజు చెల్లించాలని, అది చెల్లించకుంటే డబ్బు ఇవ్వబోమని షరతులు విధించారు. ఇప్పటికే రూ.73.61 లక్షలు పెట్టుబడి పెట్టిన బాధితుడు, మరింత డబ్బు చెల్లించమని, కమిషన్ కట్టాలని ఒత్తిడి చేయడంతో మోసాన్ని గుర్తించాడు. వెంటనే రాచకొండ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎంపీ ఈటెలకు మెమోరాండం ఇచ్చిన బీజేపీ నాయకులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో ఎంసి పల్లి బీజేపీ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోతారం నుండి ఆనంతారం గ్రామం మధ్యలో ఉన్న రోడ్ శాంక్షన్, గ్రామ అభివృద్ధి పనుల గురించి నివేదిక పత్రం గ్రామ ప్రజలతో కలిసి బీజేపీ నాయకులు సమర్పించారు. వెంటనే ఎంపీ రాజేందర్ సంబంధిత అధికారు లతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

## సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల షామీర్ పేట్ లో గురువారం రోజున ఎన్ ఎస్ ఎస్ తరపున సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాముకు శామీర్ పేట్ పోలీసులు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై దశరథ్ మాట్లాడుతూ..సైబర్ క్రైమ్ పై కొన్ని కేసులతో వివరంగా విద్యార్థులకు తెలిపారు. డబ్ల్యూఎస్ సైబర్ వారియర్ సుధా మాధురి. .మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.. ఈ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులతో పాటు కళాశాలలో ఉన్న అధ్యాపకులకు కూడా చాలా విషయాలను తెలియ చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ప్రవంతి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు .

## దుర్గం చెరువు గ్రామంలో వైభవంగా గోమాత కళ్యాణ మహోత్సవం

- శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్న పీఠాధిపతులు



**మోమిన్ పేట సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో వివిధ పీఠాలకు చెందిన సాత్వి మహారాజ్ సమక్షంలో గురువారం గోమాత కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలు ఆశ్రమాలకు చెందిన పీఠాధిపతులు శ్రీ శ్రీ డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు జ్ఞానేశ్వరి మాతాకీ పరశురాం మహారాజ్ మల్లేశం స్వామి ఎం విశ్వనాథం మహారాజుల స్వరాజ్యంలో గోమాత కల్యాణం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు మహిళలు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మండలంలోని హిందూ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వినయ్ కుమార్ వరప్రసాద్ వేణు కుమార్ విక్కీ గౌడ్ లక్ష్మీ నరసింహ ఆకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్



**తాండూరు సెప్టెంబర్ 4(జనంసాక్షి):** జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్ కోరారు. గురువారం ఓప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ లేఖ ద్వారా తెలుపుతూ మాట్లాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కొడంగల్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నందుకు సంతోషస్తున్నామన్నారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామని వెల్లడించారు. ఈ లేఖ వెనక రాజకీయ ఉద్దేశ్యాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. ఓ రైతు బిడ్డగా తమరికి నేను లేఖ రాస్తున్నాను. మా ఆలోచనలు మీతో పంచుకో వాలని భావిస్తున్నాను. అమ్మ కూడా అడగనిదే అన్నం పెట్టదు. అందుకే వికారాబాద్ జిల్లా వాసిగా ముఖ్యమంత్రి ని జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను తమ్మిడిహట్టి దగ్గర నిర్మించి చేవెళ్ల, వికారాబాద్ వరకు నీళ్ళు తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే అంతకంటే ముందు జిల్లాలో సాగు నీటి వనరుల పెంపు కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.వికారాబాద్ జిల్లా తెలంగాణలోనే వెనకకు నెట్టివేయబడిన జిల్లా. నిర్లక్ష్యానికి గురైన జిల్లా. ఎలాంటి తాళాన్నైనా.. రాజకీయమనే తాళం చెవితో తీయవచ్చు. అలాంటి తాళం చెవి ఇప్పుడు వికారాబాద్ జిల్లాకు దక్కిందన్నారు. జిల్లాలోని సమస్యల పరిష్కారానికి ఇదే సరైన సందర్భమని గుర్తు చేశారు. ప్రధా నంగా ఈ రోజు సాగునీటి రంగంలో జిల్లాకు ఏ విధంగా న్యాయం చేయవచ్చనే దానిపై ముఖ్యమంత్రిగా మీరు ఆలోచన చేయాలని కోరారు. జిల్లాలో 9200 ఎకరాలు ఆయకట్టు గల మధ్య తరహా ప్రాజెక్ట్ కేవలం ఒకే ఒక కోటపల్లి ప్రాజెక్ట్ మాత్రమే ఉంది. ఇది 14000ఎకరాలు ఆయకట్టు ను పెంచాలని దానికి సరిపడా నిధులు కేటాయించాలి.ఈ ప్రాజెక్ట్ నిర్వాహణ లోపభూయిష్టంగా ఉంది. ఇందుకు ఒక ప్రతేక అధికారిని నియమిచాలి, కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇక సర్పన్ పల్లి, లక్నాపూర్, జుంటుపల్లి చిన్నతరహా ప్రాజెక్ట్‌ల నిర్వాహణ అంతంతమాత్రంగానే ఉంది. వ్యవసాయ ఆధారిత జిల్లా వికారాబాద్. సాగునీరు అందించడానికి అదనపు వనరులు ఎలా సమకూర్చుకోవచ్చనే దానిపై సమగ్ర నివేదిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మన జిల్లాలో ప్రధానంగా మూసీ, కాగ్నాలాంటి నదులు ప్రవహిస్తున్నాయి. వికారారాబాద్, నవాబుపేట మీదుగా మూసీ ప్రవహిస్తున్నా... క్యాచ్ మెంట్ ఏరియా కారణంగా మూసీ నదిపై ఎలాంటి చెక్ డ్యాంలు కూడా కట్టలేని పరిస్థితి. హైదరాబాద్ మహానగరంలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలన్న ఆలోచన మంచిదే. కానీ.. మూసీ ఎగువ భాగంలో ఉన్న రైతులకు మీరు ఏ విధంగా లబ్ధి చేస్తారనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నా. ఇక ధారూరు, తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాల మీదుగా ప్రవహించే కాగ్నా నది జలాలు... భారీ వర్షాలు కురిసిన సందర్భంలో వృధాగా కర్ణాటకకు వెళ్తున్నాయి. ప్రతియేటా 14 టీఎంసీల నీరు కర్ణాటకకు వెళ్తున్నట్లు అంచనా. కాగ్నా నదిపై సాగునీటి ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేస్తే వృధాను అరికట్టవచ్చు ఇక్కడ 6 టీఎంసీల రిజర్వాయర్ ను నిర్మిస్తే ఇక్కడ రైతు లు సుభిక్షంగా ఉండే దిశగా తమరు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వికారాబాద్ జిల్లా వరకు పొడగించాలని కోరుతున్నాం. కొడంగల్ నియోజకవర్గాన్ని ఆనుకొని ఉన్న మండలాలకైనా కనీసం ఎత్తిపోతల పథకం నీళ్లు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని మనవి చేస్తున్నాను. తమరు ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ కు పక్కనే ఉన్న యాలాల, ధారూరు, తాండూరు మండలాలకు సాగు నీరు అందించడానికి అవకాశముంది. ఓ రైతు బిడ్డగా రాసిన లేఖకు ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నాను. జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలను, ఎంపీలను పిలిచి... వికారాబాద్ జిల్లాలో సాగునీటి వనరుల పెంపుపై ఆలోచన చేసి ప్రతిపాదనలు రూపొందించాలని కోరుతున్నాను. వీటన్నింటిని డిమాండ్లుగా చెప్పడం లేదు... కేవలం విన్నపాలుగానే భావించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పాలమూరు – రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా లక్ష్మీదేవిపల్లిలో నిర్మించాల్సిన రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాకుండానే గత ప్రభుత్వం చేతులెత్తేసింది. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణమే లేకుండా ప్రాజెక్ట్ పూర్తయ్యిందని,గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుందని గుర్తు చేశారు.ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పరిగి నియోజకవర్గానికి నీళ్లు అందించాలని కోరారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పరిగికి నీళ్లు అందించాలన్నారు.కాగ్నా నదిపై ప్రాజెక్ట్ రూపకల్పన, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తాండూరు వరకు పొడగించా లన్నారు .కోటపల్లి ప్రాజెక్ట్ కాల్వల మరమ్మతు,యాలాల మండలంలో శివసాగర్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కోరారు.మూసీ పరివాహ రైతులకు మేలు జరిగేవిధంగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గాంధీనగర్ అంగన్ వాడీ కేంద్రానికి చైర్లు, ర్యాక్ అందజేత

- లయన్స్ క్లబ్ తాండూర్ అధ్యక్షులు శరణు బసప్ప




**తాండూరు సెప్టెంబర్ 4(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ తాండూర్ అధ్యక్షులు శరణు బసప్ప కూతురు కీర్తన రాంచరణ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వార్డ్ నంబర్ 20,గాంధీనగర్ అంగన్ వాడీ కేంద్రానికి చైర్లు, ర్యాక్ లను అందజేశారు. లయన్స్ క్లబ్ తాండూర్ అధ్యక్షులు శరణుబసప్ప ఆధ్వర్యంలో అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు విసృతంగా చేపట్టనున్నట్లు వివరించారు. చైర్లు లేక చిన్న పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉండడంతో అంగన్ వాడి టీచర్ రాధ తన దృష్టికి తీసుకురావడంతో అధ్యక్షులు శరణు బసప్ప స్పందించి పిల్లలకు చైర్లు, ర్యాక్ లను అంగన్ వాడీ కేంద్రానికి అందజేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజ్, ట్రేజరర్ గౌరీ శంకర్, సల్లా దామోదర్, ఓం ప్రకాష్ సోమాని, వై. బసనప్ప, ఎల్.సంగప్ప, అంగన్ వాడీ ఆయా అనిత,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక వ్యాయామాలపై దృష్టి సారించి సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించుకోవాలి

- బాచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్



**నిజాంపేట్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి లోని హరితవనం కాలనీలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ బీస్ట్ వ్యాయా మశాలను (జిమ్)ను బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావులతో కలిసి ప్రారంభిం చచారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో నిత్యం ప్రతి ఒక్కరూ ఉదయం లేచినప్పటి నుంచి వారి వారి విధుల్లో భాగంగా హరిబరి జీవితాలతో కొనసాగిస్తున్నారని, శారీరక వ్యాయామం పై అందరూ దృష్టి సారించ లేకపోపోతున్నారని తెలిపారు, ఈ రోజుల్లో వ్యాయాయం తప్పని పరిస్థితులుగ మారిందని లేదంటే అనారోగ్య బారిన పడటం జరుగుతుందని అందుకోసం శారీరక దృఢత్వాన్ని స్థిరపర చుకోవాలని అలాగే అందరూ. ముఖ్యంగా వ్యాయామా లపై దృష్టి సారించి ఆరోగ్యాన్ని కాపాడు కోవలసిని అవసరం ఉందని అన్నారు . ఈ సందర్భంగా ఐరన్ బీస్ట్ జిమ్ నిర్వాహకుడు సంతోష్ కుమార్ ను అభినందించి ప్రజల ఆరోగ్యరీత్యా భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేష్, హర్ష, వివేక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చాంపియన్స్‌గా జడ్పీహెచ్ఎస్ తూంకుంట

- ముగిసిన ఎస్ జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు
- గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** 69వ ఎస్‌జిఎఫ్ షామీర్పేట్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ ఉమ్మడి శామీర్ పేట్ మండలం లోని జగ్గంగూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్లో నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గత మూడు రోజులుగా జగ్గంగూడ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన శామీర్ పేట్ జోనల్ స్థాయి క్రీడా పోటీలైన వాలీ బాల్, ఖో-ఖో, కబడ్డీ పోటీలను ఎస్ జిఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన జట్లకు శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, ఎంఈఓ కమలాకర్, ఎస్సై సోమిరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు సహకరించిన పిడిలు, పిఇటీలు, ఉపా ధ్యాయులు, జీనియస్ గ్రామర్ స్కూల్ పాఠశాల యజమాన్యానికి గుర్రం సత్తిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వెల్ల డించారు. నేను చదువుకునే రోజుల్లో ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకుని పోలీస్ ఆఫీసర్ ఉద్యోగం సాదించానని చెప్పారు. ఉన్నతమైన స్థానంలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు గోపాల్, నాగలక్ష్మి, జ్యోతి, మదన్ మోహన్ రెడ్డి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ముదిరాజ్ సమస్యల పైన వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ సంఘం నాయకులు సానుకూల ంగా స్పందించిన ఆయన మదిరాజ్ కులస్తులకు అన్ని విధాలగా అండగా ఉంటానని మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు గుండ్లపల్లి శ్రీనివాస్ , రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ నాయకులు దూస వెంకటేష్, యాచార, ఇబ్రహీంపట్నం, మంచాల ముదిరాజ్ సంగం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ , రావణమని లింగం, తలారి సతీష్ చంద్ర , నాయకులు కానమోని గణేష్, సంఘం మహేందర్, పొన్నాల భిక్షపతి పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్ నుండి సుచిత్ర వరకు ఏర్పాటు చేయనున్న లింక్ రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రహదారి పూర్తి అయిన తర్వాత రెండు ప్రధాన రహదారులపై ఉన్న ట్రాఫిక్ భారం తగ్గుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో కనెక్టివిటీ రోడ్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం జాగ్రత్తలు తీసుకోవడానికి అన్ని విధాల ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడలో హెవీ వెహికల్స్ రావడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వారి సమస్య పరిష్కారం కోసం సుభాష్ నగర్ నుండి సుచిత్ర రోడ్డుకు లింకు రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్డిఎల్ అధికారులు ఈ మహబూబ్ మియా, డి ఈ రవీందర్, ఏఈ శ్రీలత, బి ఆర్ ఎస్ నాయకులు సంపతి మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్, కాలే నాగేష్, మధు కృష్ణ, లక్ష్మీగంగా ఎన్క్లేవ్ వాసులు రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్తిరెడ్డి, కౌశిక్, సాయి గౌడ్, లోటస్ హోమ్స్ అపార్ట్మెంట్ వాసులు సతీష్ చంద్ర, పురుషోత్తం చారి, సాయి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, నారాయణ పాల్గొన్నారు.

## మోరంగపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

- రాజకీయాలకతీతంగా అన్నదాన కార్యక్రమం



**మోమిన్ పేట సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల పరిధిలోని మోరంగపల్లి గణేష్ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలోని హనుమాన్ మందిరం వద్దా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి రాజకీయాలకతీతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కులమతాలక తీతంగా రాజకీయాలకతీతంగా విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి అని ప్రజల నమ్మకం మండలంలో ఎక్కడలేని విధంగా వినాయ క మండపాలు ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. గ్రామంలో ప్రతిష్టి ంచిన వినాయకులను భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం మాణయ్య యాదవ్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిపులి బాబు బిజెపి నాయకులు బిజెపి నాయకులతో పాటు ఉత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బొంగునూరి ప్రభాకర్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి పోచంపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో విగ్రహదాత రమేష్ ఏర్పాటుచేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టతో ఆయన ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం డిపోచంపల్లి పరిధిలోని 120 బస్తి సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో సురేష్ ఏర్పాటుచేసిన వినాయకుడి మండపంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి,సదానందం, డా.మురళి, నాగమణి , కోటేశ్వరరావు, యాదగిరి, గడ్డమీద శ్రీను పాల్గొన్నారు .

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో ప్రతిష్టించిన గణేష్ మండపాలను గురువారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా మండపాల వద్ద నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీలలోని మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సన్ అధ్యక్షుని వెంటనే విడుదల చేయాలి

- రంగారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సన్ అధ్యక్షులు మాధవరెడ్డి



**మొయినాబాద్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కామారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సన్ అధ్యక్షుడు విట్టల్ రెడ్డిని అరెస్టు చేయ డం తగదని భారతీయుడు కిసాన్ సన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాము మాధ వరెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలు కూరు గ్రామంలో జరిగిన భారతీయ కిసాన్ సన్ గ్రామ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం తాను నిర్వహించాల్సిన పనులను ఎవరు ప్రశ్నించిన ని అరెస్టులతో భయపెడుతుందని ఆరోపించారు. వడ్లకు ఇస్తామన్నా 500 బో నస్ ప్రతి రైతుకురుణ భారాన్ని తగ్గిస్తామన్న రెండు లక్షల రుణ రద్దు విష యాలను ప్రశ్నించినందుకే అరెస్టుకు పాల్పడినట్లు రైతాంగం చర్చించుకుం టున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం విట్టల్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## యాచారం మండలంలోని ప్రధాన ఆలయాలకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఊరేగింపు రథం పంపిణీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4(జనంసాక్షి):** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి, యాచారం గ్రామాల్లో ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథాలను ఉప్పరిగుడా మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని దేవాల యాలకు సేవ చేసే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఇంకా నియోజకవర్గం లోని దేవాలయాలలో ప్రచారరథం అవసరం ఉంటే బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అవసరం ఉన్నవారు తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డీ, హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, రామ్ రెడ్డి పాల్గొన్నారు పాల్గొన్నారు.



## దండుమైలారం ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** భారత దేశ మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుడి వీధి అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ ఏ పి సి చైర్మన్ శోభ ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటేష్ , నివేదిత, సులోచన, రామకృష్ణ, లింగామయ్య, సుజాత, రమేశ, వెంకట రమణ, పుణ్యవతి, సుమలత, ,రామేశ్వరి, విజయ, సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సమాజానికి 42 శాతం ఎంతో అవసరంలి



**మొయినాబాద్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** బీసీ సమాజానికి దిశానిర్దేశం చేయడం ఎంతో గర్వకారణం అని మొయినాబాద్ మండల బాకారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంతి అనిల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ..దేశ రాష్ట్ర స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. బీసీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. అసెం బ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం కాదని అన్నారు. ఇది బీసీల రాజకీయ భవిష్యత్తు అని తెలిపారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు ఇప్పటి వరకు రాష్ట్రంలో అధికారం పం చుకునే స్థితికి ఎదగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రాబోతున్న ఈ బీసీ బిల్లు తెలంగాణ రాజకీయాలనే కాదు దేశ రాజకీయాల దిశ దశను మార్చుతుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి నగరం వరకు బీసీలు నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.రానున్న కాలంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి బీసీ అయ్యే అవకాశం ఉందన్నారు. రిజర్వేషన్ శాతం బట్టి చూస్తే ప్రభుత్వమే ఈ కల్పన కల్పిస్తుందని తెలిపారు. ఈ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు గవర్నర్ ఆమోదిస్తే బీసీలకు న్యాయం చేసిన వారు అవుతారని పేర్కొన్నారు.

## అన్నప్రసాదం కార్యక్రమానికి హాజరైన డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**శామీర్ పేట్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో ప్రైమరీ స్కూల్ దగ్గర ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.నిర్వాహకులు ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి పలువురు నాయకులతో కలిసి వినాయకుడుని దర్శించుకొని, అన్న ప్రసాదం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ,మెంబర్ తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ,రామాలయం ధర్మ కర్తలు భీమిడి సంజీవ్ రెడ్డి ,గుడిసేని హరికృష్ణ , తూంకుంట జగదీష్ గౌడ్ ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి ,నాయకులు పిన్నింటి ధర్మారెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ ,తిగుళ్ల మురళి గౌడ్ ,తిగుళ్ల దర్శన్ గౌడ్ ,మేటే బాలయ్య ,కట్ట ముత్యంరెడ్డి ,బర్రెంకబావి శ్రవంత్ రెడ్డి ,భీమిడి మహిపాల్ రెడ్డి , ఎల్లెంకి సుమన్ గౌడ్ ,కట్ట శశిధర్ రెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,అన్ని యూత్ ల సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# టీఎల్ఎం మేళతో బోధన సులభతరం:ఎంఈఓ హరిలాల్

- అబ్బురపరిచిన మండల స్థాయి టీఎల్ఎం మేలా
- జిల్లా స్థాయికి ఎంపికైన 10 పాఠశాలలు



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** విద్యార్థులకు సులభతరంగా బోధన చేయడానికి ఉపాధ్యాయ బోధనోపకరణాల మేళాలు ఎంతో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి హరినాథ్ అన్నారు.గురువారం మండల స్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించారు.మొత్తం 43 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు,విద్యార్థులు వివిధ టిఎల్ఎంలను ఉపయోగించి ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ టిఎల్ఎం మేళాతో పిల్లలకు సులభతరంగా బోధన చేయడానికి అవకాశం ఉంటుందని మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పిల్లల మనసులో నిలిచిపోతాయన్నారు.రేఖాచిత్రాలు, బొమ్మలు,విత్తనాలు,కాగితాలు వివిధ వస్తువులతో తయారు చేసి ఏర్పాటు చేశారని వాటిని విద్యార్థుల మధ్య ప్రదర్శించారన్నారు.వివిధ విభాగాలలో 10 పాఠశాలలను జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాకు ఎంపిక చేయడం జరిగిందని వెల్లడించారు.తెలుగు విభాగంలో మొదటి స్థానంలో మెట్లకుంట పాఠశాల,రెండవ స్థానంలో బొంరాస్ పేట బాలికల పాఠశాలలు నిలిచాయని,ఇంగ్లీష్ విభాగంలో మొదటి స్థానంలో బొంరాస్ పేట బాలికల పాఠశాల రెండవ స్థానంలో వడిచర్ల పాఠశాల,మూడవ స్థానంలో కొత్తూరు పాఠశాల నిలిచాయన్నారు.గణిత విభాగంలో మొదటి స్థానంలో నాందార్ పూర్,రెండవ స్థానంలో దీప్లా నాయక్ తాండ,మూడవ స్థానంలో బురాన్పూర్ నిలిచాయి.ఈవీఎస్ విభాగంలో మొదటి స్థానంలో బొంరాస్ పేట బాలికల పాఠశాల, రెండవ స్థానంలో చౌదర్పల్లి పాఠశాల నిలిచాయన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పిల్లల అభ్యసన అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్,తపస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,యుటిఎఫ్ మండలాధ్యక్షుడు గౌరారం గోపాల్,చౌదర్ పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్,ఉపాధ్యాయులు శ్రీప్రియ,లక్ష్మి,వెంకట్ రెడ్డి,కాశీపతి, శశిధర్ పాల్గొన్నారు.

### నేటి బాలురే రేపటి భావిభారత పౌరులు

# ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** నీటి బాలురే రేపటి భావి భారత పౌరులు అని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజుల రామారం డివిజన్ పరిధి ఉషోదయ కాలనీలో ట్రస్మా నియోజకవర్గ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ట్రస్మా సంఘం నిర్వహించిన "ఉపాధ్యాయ దినోత్సవ"వేడుకలకు అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా మండల విద్యాధికారిణి జెమిని కుమారి,ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోశాధికారి పరశురాం లు హాజరై పలు పాఠశాలల ఉపాధ్యాయులును శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ నేటి బాలలను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అత్యున్నతమైన స్థానం గురు స్థానమన్నారు. గురువులు విలువలతో కూడిన విద్యను,సంస్కారంతో కూడిన చదువును అందించడానికి నిత్యం కృషి చేస్తూ వారిని మట్టిలోని మాణిక్యాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.మండల విద్యాధికారిణి జెమినికుమారి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు నేటి విద్యార్థులతోనే సాధ్యమని ఆ దిశగా విద్యార్థులను తయారు చేసే గురుతర బాధ్యత గురువులదేనని ఆమె తెలిపారు.విద్యార్థుల మనోభావాలకనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాస చారి, మండల ప్రధాన కార్యదర్శులు గుజ్జుల తిరుపతి రెడ్డి,కొండేటి నర్సిరెడ్డి,కోశాధికారి కట్టే శ్రీకాంత్,గండిమైసమ్మ అధ్యక్షులు బి.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంబాదాస్, కోశాధికారి సంజయ్, బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ,ట్రస్మా రాష్ట్ర ప్రతినిధులు( బాధ్యులు) అల్వాల వనజ అశోక్, డేనియల్,బాలరాజు , రాజు,ఈశ్వర్ రెడ్డి,జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్,ఉపాధ్యక్షులు ఛాయాదేవి,పవన్ కుమార్, మేరీ రేణుక, పర్వీన్ సుల్తానా, శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శులు సుబ్బారెడ్డి, బల్వంత్ కుమార్,అరుంధతి, శకుంతల,సాయికుమార్,రవి రాజు,కామేశ్వరి, వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్ ఎప్టెంబర్ 4 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తు న్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అర్హులందరికి అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యలక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ, తిరిగి ప్రారంభం కావడంతో ఆయన ఈ సం దర్భంగా మాట్లాడుతూ...గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని అప్పట్లో ప్రారంభించారన్నారు. ఈ మధ్యలో ఆరోగ్య శ్రీ కొన్ని ఆసువత్రుల్లో కొన సాగించడంలో నిర్లక్ష్యం మూలానా నిలిచిపోయాయన్నారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రముఖ వైద్యుడు డాక్టర్ తిప్పని సుధాకర్ అప్పట్లో ప్రారంభించారని తెలిపారు. తిరిగి పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించే విధంగా ఆరోగ్య శ్రీని తిరిగి ప్రభుత్వం కొనసాగిస్తుండడం ఎంతో శుభపరిణామం అని తెలిపారు. ఈ ఆరోగ్య శ్రీని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్పొరేట్ ఆసు పత్రుల్లో వైద్య సేవలు అందించడంతో జరుగుతున్నారు. దీనిని అర్హులైన వారం దరూ ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నవీన ఆదర్శ హై స్కూల్ లో గురుపూజోత్సవం వేడుకలు



**కొడంగల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని.ముందస్తు ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించిన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం.ముందుగా పాఠ శాల ఫౌండర్ డి.లక్ష్మివెంకటయ్య ,ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సి పాల్ సంతోష, విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం, అందరూకలిసి డాక్ట ర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి. విద్యా ర్థులకు స్వర్లపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర గురించి వివరించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి చాలా విలువైనదని కీలకమైనది.ప్రతి ఉపాధ్యాయురాలు,ఉపాధ్యాయుడు సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిదే వాళ్ళని తెలిపారు. అలాగే విద్యారులకు ఉపన్యాస, ఆటలు, పాటలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా గురుపూజోత్సవాన్ని జరుపుకున్నారు.

# తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించా

- పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్నా
- డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)కి ఘన సన్మానం




**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)ని జిల్లా సంఘం ఘనంగా సన్మానించింది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ హుస్సేనీ పవిత్ర ఉమ్రా యాత్రలో ఉన్నప్పటికీ, సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినోత్సవానికి విశేషంగా సహకరించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి, హైదరాబాద్ జిల్లాకు ఆయన అందించిన సహకారం, ఆర్థిక సహాయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా యూనిట్ అధ్యక్షులకు, కార్యదర్శులకు స్వయంగా ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, పవిత్ర కాబా ప్రార్థనా స్థలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి కార్యవర్గం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, తెలంగాణ ఉద్యోగులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న తెలంగాణ ప్రజలు త్వరగా కోలుకోవాలని, వారికి స్వాంతన కలగాలని కోరుకున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జే బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్ కార్యవర్గం ముఖీమ్ ఖురేషి, వైదిక్ శస్త్ర, శ్రీధర్, నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ ముస్తఫా, వహీద్, సోఫియాన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# నంది వనపర్తిలో అమ్మోరు తోట గణనాథుని

## దర్శించుకున్న డిసిపి సునీత రెడ్డి



**యాచారం, సెప్టెంబర్ 4, (జనంసాక్షి):** ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు అందరు సహకరించాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న వినాయక మండపాలను మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీం పట్నం ఏసీపి కెపివి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నంది వనపర్తి లోని అమ్మోరు తోట కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించిన డిసిపికి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత సాంస్కృతి సాంప్రదాయాలకు వినాయక ఉత్సవాలు ప్రతీక అన్నారు. వినాయక ఉత్సవాల ద్వారా యువత లో ఐక్యత సమానత్వం ఆధ్యాత్మిక చింతన పెంపొంది సన్మార్గంలో నడిచే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. యాచారం మండలంలో సందర్శించిన మండపాలన్ని నియమా నిబంధనలు పాటిస్తూ ప్రశాంతం వాతావరణాల్లో ఏర్పాటు చేశారని కొనియాడారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజేలు వాడకుండా, సాంప్రదాయ వాయిద్యాలతో మంచి వాతావరణాన్నిలో నిమజ్జనాలు చేయాలని కోరారు. జాగ్రత్తలు తప్పక పాటించాలని చిన్నపిల్లలను నిమజ్జనం ఉత్సవాల సమయంలో విద్యుత్తు సంబంధించిన అప్రమత్తత తప్పనిసరి అన్నారు. నిమజ్జన సమయంలో చెరువులకుంటలో విద్యార్థులు చిన్నారులు జాగ్రత్త ఉండాలని సూచన చేశారు.

# గురువు పూజించబడిన రోజున సమాజం మెరుగవుతుంది

**– ఆచార్య మీనా హరిహరన్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గురువు దైవంతో సమానమని, ఆ గురువు పిల్లల చేత పూజించబడినంత కాలం, ప్రజల చేత గౌరవించబడినంత కాలం ఈ సమాజం నిర్మాణాత్మక పురోభివృద్ధిని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ పూర్వ అధ్యక్షులు ఆచార్య మీనా హరిహరన్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆచార్య మీనా హరిహరన్ మాట్లాడుతూ... ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి అని అన్నారు. అందుకే దైవం, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే అని అన్నారు. గురువు తన శిష్యులలోని చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి, విజ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం శ్రమిస్తుంటారని తెలిపారు. కేవలం పాఠ్య పుస్తకాలలోని పాఠాలే కాకుండా క్రమశిక్షణ, మానవతా నైతిక విలువలు పెంపొందించడం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం తపన పడే అపర శిల్పి గురువు అని కొనియాడారు. ప్రతి సంవత్సరం మన దేశంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబరు 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని నిర్వహించుకోవడం ఆనవాయితీ అని, రాధాకృష్ణన్ రాజకీయ వేత్త, తత్వవేత్త, గొప్ప రాజనీతిజ్ఞుడు, రచయితనే కాకుండా అత్యున్నత విద్యావేత్తగా వారు అభివర్ణించారు. రాధాకృష్ణన్ భారతీయ సనాతన విధానంలో గురుశిష్య బంధంలోని నైతికతను పరంపరాగతంగా కాపాడు రావాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జీవి రావు, శివరామకృష్ణ, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, పాల్గొన్నారు.

# ఇండస్ వ్యాలీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**కొడంగల్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** ఇండస్ వ్యాలీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారతదేశపు రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జరుపుకుంటారన్నారు. ఉపాధ్యాయుల గొప్పతనం అనేది జ్ఞానాన్ని పంచడం, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం, దేశ భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణనిచ్చి, వారిలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించేలా చేసి, వివిధ వృత్తులలో విజయం సాధించడానికి మార్గనిర్దేశం చేయాలన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజానికి ఎలా సేవ చేయాలో నేర్పించాలన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్ గా సుధారాణి

- వివరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా డీఈవోలి



**కూకట్ పల్లి సెప్టెంబర్ 04(జనంసాక్షి):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల వివ రాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహి స్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్స రంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానో పాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధా రాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

## గ్రామాల్లో పూజలందుకుంటున్న గణనాథులు



**మొయినాబాద్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** మండల పరిధిలోని గ్రామాలలో గణనాథులు నవరాత్రి ఉత్సవల్లో భాగంగా 9వ రోజు నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆ యా గ్రామాలలో వేధపండితులు, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వ హించగా భక్తులు పూజల్లో పాల్గొని గణనాథుడికి మొక్కులు తీర్చుకుంటున్నారు. గ్రామాలలోనవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

## మండల పరిధిలో ఘనంగా నిమజ్జన కార్యక్రమాలు

**మోమిన్ పేట సెప్టెంబర్ 04(జనంసాక్షి):** మోమిన్ పేట మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు గురువారం దేవరంపల్లి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద భజన భక్తులచే ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు రాజకీయాలకతీతంగా కులమతాలకతీతంగా భజన భక్త మండలి సభ్యులు ప్రతిష్టించిన వినాయక విగ్రహం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచింది అనంతరం లడ్డూల వేలం పాటలు వేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు భజన భక్త మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుద్యాల మండల కేంద్రంలో

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో రూ.20 లక్షల కాడ నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగో పాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజామియా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ హరీశ్వర్ రెడ్డి కి నివాళులు అర్పించిన మోత్కూర్ బిఆర్ఎస్ నాయకులు

**దోమ సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మోత్కూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు.